ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## సిఎం రేవంత్‌తో విజేతల భేటీ
### అభినందనలు తెలిపిన పలువురు ఎంపిలు
2లో..

సంపుటి: 2 | సంచిక: 56 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 6 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్, జూన్ 5 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ మహానగరంలో ఉన్నట్లుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. జంటనగరాలలో చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండవేడి బాగానే ఉండగా, అయితే సాయంత్రం కాగానే ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దీనితో నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇక జంట నగరలలో కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం ఇలా అనేక ప్రాంతాల్లో గాలి ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఇక సిటీ మరో వైపు చూస్తే.. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, పాత బస్తీ, మలక్ పేట, నాంపల్లి, నారాయణగూడ, బషీర్ బాగ్, అబిడ్స్ ప్రాంతాల్లో కూడా ఎడతెరపి కూడిన వర్షం కురుస్తోంది. దింతో నగరంలోని అధికారులు అప్రమత్తయ్యారు. ముఖ్యంగా వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరారు. గత రెండు మూడు రోజులుగా ఉదయంపూట ..మిగతా 2లో



# 17వ లోక్‌సభ రద్దు
## ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్

న్యూఢిల్లీ, జూన్ 5 (ప్రభాత ఉదయం): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు ..మిగతా 2లో



# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక



### మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు
### ఎన్డీఏ పక్ష నేతల మూకుమ్మడి మద్దతు
### రాష్ట్రపతిని కలసి లేఖ అందచేయనున్న నేతలు
### 8న ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణం

న్యూఢిల్లీ, జూన్ 5 (ప్రభాత ఉదయం): ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి ..మిగతా 2లో

## అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా
### మంత్రివర్గ భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా ..మిగతా 2లో



## బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది

ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం
అది ఉగాది పచ్చడి లాంటిదని భావిస్తున్నాం
గతంలో 3 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు 8చోట్ల గెలిపించారు
గెలుపోటములకు పిసిసి చీఫ్‌గా బాధ్యత పూర్తిగా తనదే
బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది
ఉమ్మడి ఎపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

2




# ఏపీ అసెంబ్లీ రద్దు..
### గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ
### 9న అమరావతిలో సీఎంగా బాబు ప్రమాణ స్వీకారం

అమరావతి, జూన్ 5 (ప్రభాత ఉదయం): ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ.. గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం సీఎం పదవికి రాజీనామా చేయగా.. దానిని గవర్నర్ ఆమోదించారు. జగన్ రాజీనామాతో ఆంధ్రప్రదేశ్ శాసనసభను రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 9న అమరావతిలో సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జూన్ 9న ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో గ్రాండ్ విజయం సాధించిన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్, బాలకృష్ణ తదితరులకు ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. మెగా ఫ్యామిలీ, దగ్గుబాటి ఫ్యామిలీ, నందమూరి ఫ్యామిలీల హీరోలంతా నెట్టింట శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు చేస్తున్నారు. హీరో రామ్ చరణ్ బాబాయ్ పవన్ గెలుపుపై ఆనందం వ్యక్తం చేశాడు. మా కుటుంబానికి గర్వకారణమైన రోజు.. మీ అద్భుతమైన విజయానికి నా అభినందనలు మై పవన్ కళ్యాణ్ గారూ!" అంటూ ట్వీట్ చేశాడు. పిఠాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు సినీ నటుడు వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. "చారిత్రక విజయం సాధించిన ప్రియమైన పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు. ఈ విజయానికి నీవు సంపూర్ణ అర్హుడివి. ఇదే ఉత్సాహంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నా. పిఠాపురం ఎమ్మెల్యేగారికి మరోసారి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు. చంద్రబాబుకు హీరో కళ్యాణ్ రామ్ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే ఘనమైన విజయాన్ని సాధించిన చంద్రబాబు మావయ్యకీ తన హృదయపూర్వక అభినందనలు అని ఆయన ట్వీట్ చేశారు. మీ కృషి, పట్టుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నా అన్నారు. అలాగే మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన బాలకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్రమంత్రి పదవిపై అరుణ హాట్ కామెంట్స్

మహబూబ్‌నగర్,జూన్5(ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్మాత్మకంగా భావించిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సంచలన విజయం కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. వంశీచందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆయనపై డీకే అరుణ స్వల్ప ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో డీకే అరుణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాసీఎం రేవంత్‌రెడ్డికు డీకే అరుణ కౌంటర్ ఇచ్చారు. సొంత నియోజకవర్గం మహబూబ్‌నగర్‌నుముఖ్యమంత్రి రేవంత్ గెలిపించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి పదవి కోసం తాను ప్రయత్నాలు చేయనని.. పార్టీ నిర్ణయం తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని సొంత పార్టీ నుంచే డిమాండ్ వస్తోందని చెప్పారు. నల్లగొండ, భువనగిరిని గెలిపించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ నుంచి రేవంత్ కు ఇబ్బంది తప్పదని హెచ్చరించారు. ప్రధానిగా ఉండకూడదని చెప్పడానికి రేవంత్ ఎవరు? అని ప్రశ్నించారు. 14స్థానాలు గెలుస్తామని.. కాంగ్రెస్ 8స్థానాలే గెలవటంపై రేవంత్ ఏమంటారు? అని నిలదీశారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలు గుర్తించటం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోకుంటే ఇబ్బంది పడతారని డీకే అరుణ పేర్కొన్నారు.



# నటి హేమ రేవ్ పార్టీ వ్యవహారం
## మా సభ్యత్వం రద్దు చేసిన మంచు విష్ణు





హైదరాబాద్, జూన్ 5 (ప్రభాత ఉదయం): రేవ్ పార్టీ కేసులో సినీ నటి హేమను బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ కేసులో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారనైనట్లు పోలీసులు స్పష్టం చేశారు. హేమ విషయంలో పోలీసులు బయటపెట్టిన ఆధారాల ప్రకారం యాక్షన్ ఉంటుందంటూ గతంలో మా అసోసియేషన్ ప్రెసిడెంట్ మంచు విష్ణు ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా హేమ అంశంపై చర్చించిన 'మా' కమిటీ.. నటి హేమ మా సభ్యత్వం సస్పెండ్ చేయడానికి అభిప్రాయాలను కోరారు. దీనిపై మా అసోసియేషన్ గ్రూప్‌లో మంచు విష్ణు మెసేజ్ చేశారు. ఈ మేరకు హేమ సభ్యత్వం రద్దుపై అభిప్రాయాలను సేకరించిన ..మిగతా 2లో

# బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది

హైదరాబాద్, జూన్ 5 (ప్రభాత ఉదయం): ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉడాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ మీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్ధేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహినమైన అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులును రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్‌రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమానంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి . మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా శిరసావహిస్తామని అన్నారు. గెలుపు, ఓటమి అన్నీటికీ పీసీసీ చీఫ్ గా, సీఎంగా తనదే బాధ్యత అని



చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషాజాలు చెప్పిన సీఎం రేవంత్... రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎపిలో చంద్రబాబు ప్రమాణానికి ఆహ్వానిస్తే వెళతామన్నారు. అలాగే ఇప్పుడు హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాజధాని అని, మిగతా సమస్యలప ఇకముందు కలిసి చర్చించుకుంటామని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా

మొదటి పేజీ తరువాయి...

మోదీ కేబినెట్‌కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు. ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి సర్కార్ ఎంతో కృషి చేసింది. అందుకు మీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్ఠంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టి సారిస్తుంది. ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది. మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోదీ హామీ అని ప్రధాని అన్నారు. ఇందుకు కూటమి కట్టుబడి ఉంది..కొందరు 10 గంటలు పనిచేస్తే.. నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే.. నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. జూన్ 8న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



# పర్యావరణం మానవ మనుగడకు ఎంతో అవసరం

## పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి

మొయినాబాద్ జూన్ 05 (ప్రభాత ఉదయం) ప్రకృతి మానవ మనుగడకు ఎంతో అవసరమని హిమయత్ సాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పరిసరాలు పరిశుభ్రత, పచ్చదనం రక్షించుకుందాం అనే నినాదంతో గ్రామ పంచాయతీ వద్ద బుధవారం ప్రతిజ్ఞ చేశారు. హిమాయత్నగర్, అజీజ్ నగర్, కేతిరెడ్డిపల్లి, ఆయా గ్రామాల్లో రోడ్ల ఇరుపక్కల ఉన్న చెత్తను తొలగించి ఎదుగుతున్న నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి, రంజితక్కుమార్ లు మాట్లాడుతూ... ప్రకృతి వినాశనంతో మానవుడికి ఎంతో కీడు అని అన్నారు. మానవ మనుగడ కోసం ఇప్పటికైనా ప్రజలు వరిసరాల పరిశుభ్రత, పచ్చదనంను కాపాడుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. వర్యావరణాన్ని పరిరక్షించుకున్నప్పుడే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు చేయి చేయి కలువుతూ మొక్కలు నాటుదామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం మనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ సాగర్ అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, కవిత, పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

మొదటి పేజీ తరువాయి...

గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

# నటి హేమ రేవ్ పార్టీ వ్యవహారం

మొదటి పేజీ తరువాయి...

మంచు విష్ణు.. అధిక మంది హేమను సస్పెండ్ చేయడంపై పాజిటివ్‌గా స్పందించినట్లు తెలిపారు. దీంతో ఆమెకు క్లీన్ చీట్ వచ్చేంత వరకు మా అసోసియేషన్‌లో హేమ సభ్యత్వం రద్దు చేయాలని మంచు విష్ణు కీలక నిర్ణయం తీసుకున్నారు. దీనిపై గురువారం మా అధ్యక్షుడు విష్ణు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కాగా బెంగళూరు నగర శివార్లలో రేవ్‌పార్టీలో పాల్గొన్న దాదాపు 150 మందిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో భారీ మొత్తంలో డ్రగ్స్ వినియోగించినట్లు తేలింది. ఈ పార్టీకి మాదకద్రవ్యాలు సమకూర్చారనే ఆరోపణపై ఇప్పటికే సిద్ధిక్, రణధీర్, రాజ్‌భావ అనే వ్యక్తులను కటకటాల వెనక్కినెట్టారు. ఇదే పార్టీకి హాజరైన నటి హేమ తొలుత తాను ఇంట్లోనే ఉన్నానని, రేవ్‌పార్టీలో లేనని పలు వీడియోలు విడుదల చేసింది. ఆ తర్వాత చోటు చేసుకున్న నాటకీయ పరిణామాల దృష్ట్యా నటి హేమ సీసీబీ దర్యాప్తు అధికారుల ఎదుట లొంగిపోయింది. బుర్కా ధరించి చామరాజపేటలోని సీసీబీ కార్యాలయంలోకి చేరుకున్న హేమ.. అధికారులు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం ఇవ్వకపోవడంతో చివరికి అరెస్టు చేశారు.



# సిఎం రేవంత్‌తో విజేతల భేటీ

## అభినందనలు తెలిపిన పలువురు ఎంపిలు

హైదరాబాద్, జూన్ 5 (ప్రభాత ఉదయం): తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 8 స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపిలు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన్ను కాంగ్రెస్ ఎంపీలు కలిశారు. ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి సీఎంను కలిసి సన్మానించారు. వారితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన వారిని రేవంత్ అభినందించారు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరిలో తన సమీప ప్రత్యర్థి బూర నర్సయ్య గౌడ్‌పై 2,22,170 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అటు, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య వరంగల్ నుంచి 2,20,339 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అటు, చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసారు. తన గెలుపునకు సహకారం అందించినందుకు ఈ సందర్భంగా మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రిని సత్కరించారు. ఇరువురు నేతలు ఎన్నికల ప్రచారం, ఓటింగ్, ఎక్కెడెక్కడ ఎంత మెజార్టీ వచ్చిందోననే అంశాలపై చర్చించుకున్నారు. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాల్లో విజయం సాధించగా.. బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. 2, 3 చోట్ల తప్ప అన్ని స్థానాల్లోనూ మూడో స్థానంలో ఉంది. అటు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు 65 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు అదనం. మంగళవారం ఫలితాల చివరి వరకూ బీజేపీ, కాంగ్రెస్ మధ్య టఫ్‌ట్ సాగింది.

# 17వ లోక్‌సభ రద్దు

మొదటి పేజీ తరువాయి...

సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను' అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.



# సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

ఎర్రవల్లి, జూన్ 5 (ప్రభాత ఉదయం): ఎర్రవల్లి మండల కేంద్రంలోని పలు సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి కూడలిలోని మన గ్రోమోర్, శాంతి సీడ్స్, ఎస్ కే ఎస్ ట్రేడర్స్, వెంకటరమణ ఆగ్రో ఏజెన్సీస్, మన రైతు బజార్, వెంకటేశ్వర ఆగ్రో కెమికల్స్ వంటి సీడ్ షాపు లను సందర్శించి రైతులకు విక్రయిస్తున్న వివిధ రకాల విత్తనాలను పరిశీలించారు. వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి, మిరప, కంది, ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో బ్రాండెడ్ విత్తనాలను అమ్మకాలు చేయాలని టాస్క్ ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను ఆదేశిస్తున్నారు. రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలూకా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో అయూబ్ ,హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

## మధ్యంతర బెయిల్ తిరస్కరణ

న్యూఢిల్లీ, జూన్ 5 (ప్రభాత ఉదయం): మధ్యంతర బెయిల్ కోసం దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ కోర్టు తిరస్కరించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ అభ్యర్థన చేసుకున్న సంగతి తెలిసిందే. దానిపై ఇప్పటికే వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు ఈరోజుకు వాయిదా వేసింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. జూన్ 19 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగింది. జైలు అధికారులు ఆయన వైద్య అవసరాలు చూసుకోవాలని కోర్టు ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ.. కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న తిరిగి జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ఆయన ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు.

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

మొదటి పేజీ తరువాయి...

వాతావరణం వేడిగా ఉన్న సాయంత్రం అయ్యేసరికి వరసలు కురుస్తున్నాయి. దీనితో నగర ప్రజలు కాస్త ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడంతో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. మూడు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. అదేరోజు అటు ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోనూ గత మూడు రోజుల నుంచి ఏదో చోట తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వాన పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కొన్ని మార్గాల్లో ఇబ్బంది పడ్డారు. అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, కూకట్ పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సరూర్ నగర్, సైదాబాద్ లలో వర్షం పడుతోంది. అటు మియాపూర్ నుంచి ఇటు వనస్థలిపురం వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యాప్తంగా మరికొన్ని గంటలపాటు వర్షం కురుస్తుందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం, నైరుతి రుతుపవనాల వ్యాప్తితో మరో రెండు, మూడు రోజులు తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వర్ష సూచన ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు. సిద్దిపేట, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఈ జిల్లాలతో పాటు మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురవనుంది. జీహెచ్ఎంసీ ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.



# రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఒక రోజు రిట్రీట్

**40 రోజుల పాటు దేశం కోసం ప్రార్ధనలు.. ఎంకేపల్లి ఆలేఖ్య రిసార్ట్స్ లో కుటుంబాలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు**






ఆలేఖ్య రిసార్ట్స్ లో రాజేంద్రనగర్ మండల పాస్టర్లు వారి కుటుంబ సభ్యులు, విశ్వాసులు

బుద్వేల్, జూన్5(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో గల అలేఖ్య రిసార్ట్స్ లో ఒక్కరోజు రిట్రీట్ నిర్వహించారు. పాస్టర్ల కుటుంబ సభ్యులు, విశ్వాసులతో కలిసి నిర్వహించిన రిట్రీట్ లో దైవ సేవకులు రెవరెండ్ పి స్వర్ణ కుమార్, రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్ల, రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ లు బైబిల్ సందేశాలను అందజేశారు. ఈ సమావేశాలకు రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్ అధ్యక్షత వహించారు . 40 రోజులపాటు దేశం కోసం, పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రార్థించిన క్రైస్తవ సంఘాల పాస్టర్లు బుధవారం అలేఖ్య రిసార్ట్స్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేవుని మహిమ పరిచారు. క్రైస్తవ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెలోషిప్ ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి రెవరెండ్ జే పీ పాల్, కమిటీ సభ్యులు రెవరెండ్ రాజారామ్, పాస్టర్ పాల్ దేవరాజ్ లతో పాటు పలువురు పాస్టర్లు, పాస్టరమ్మలు , విశ్వాసులు పాల్గొన్నారు.






బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ పి. స్వర్ణ కుమార్, రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ల, రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, రెవరెండ్ కె. సుందర్ పాల్ లు



# అందరి కృషితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

## అడిషనల్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆంజనేయులు

రాజేంద్రనగర్,జూన్05(ప్రభాత ఉదయం) ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా అడిషనల్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆంజనేయులు కోరారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ కోర్టు ప్రాంగణంలో బుధవారం న్యాయవాదు లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందని, చెట్లను కొట్టవద్దని కోరారు.పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని,ప్రజల భాగస్వామ్యం.. సమిష్టి బాధ్యతతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని తెలిపారు.ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు.కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు.మనవంతు బాధ్యతగా కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని,మొక్కలను పెంచడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన కోరారు.అప్పుడే ముందు తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వాళ్లమవుతాని వివరించారు.వాతావరణంలో వస్తున్న మార్పులను గమనించిన ప్రపంచ దేశాలు పర్యావరణ పరిరక్షణ కోసం 1972 జూన్ 5న ఐక్యరాజ్యసమితి పర్యావరణ పరిరక్షణ రోజుగా ప్రకటించిందని వెల్లడించారు.రాజేంద్రనగర్ 11,12 మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తులు ఎస్ఎంటి నీలం,రాజ్ కిరణ్, రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం వెంకట్ రెడ్డి,కార్యదర్శి ఎల్ .శ్రీధర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రవికాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


విస్లావత్ రోహిత్


కొర్ర గోపాల్


పూసం అశోక్


జాదవ్ ప్రవీణ్


జతావత్ శ్రీకాంత్


రాథోడ్ రామచందర్


నేనావత్ మాన్ సింగ్


ననావత్ ఆకాష్

# నీట్‌లో ప్రతిభ కనబర్చిన గిరిజన విద్యార్థులు

బుద్వేల్, జూన్ 5(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని గిరిజన బాలుర ఐఐటి స్టడీ సెంటర్ విద్యార్థులు నీట్ లో ప్రతిభ కనబరిచారు. 8 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి మెడికల్ సీట్లు పొందే అవకాశాన్ని పొందుకున్నారని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 184 గిరిజన ఐఐటి స్టడీ సెంటర్లలో అత్యధిక మార్కులు రాజేంద్రనగర్ లో చదువుతున్న విస్లావత్ రోహిత్ సాధించారని తెలిపారు. ఆయన 516 మార్కులతో 2379 వ ర్యాంకు సాధించి గిరిజన ఐఐటి స్టడీ సెంటర్లలో టాపర్ గా నిలిచారన్నారు. కె గోపాల్ 447, పి. అశోక్ 446, జే. ప్రవీణ్ 438, జే. శ్రీకాంత్ 436, ఆర్ రామచందర్ 416, ఎన్. మాన్ సింగ్ 409, ఎన్ ఆకాష్ 409 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి , రీజినల్ కో ఆర్డినేటర్ పిఎస్ కళ్యాణి ఇతర అధికారులు అభినందించారని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు.

# పక్కింటి మహిళ మాటలు విని భర్తను భయపెట్టడానికి పురుగుల మందు తాగిన గోవిందమ్మ



బుద్వేల్, జూన్5(ప్రభాత ఉదయం): నీ భర్త ఇతర మహిళలతో తిరుగుతు న్నాడని పక్కింటి ఆమె చెప్పిన మాటలు విని భర్తను భయపెట్టడానికి పురుగుల మందు తాగిన ఓ మహిళ ఆసుపత్రిపాలైంది. తన భార్యకు లేని పోని మాటలు చెప్పిన మహిళను నిలదీసి చేయి చేసుకోవడంతో తనపై సామ్యూల్ అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి . ఒంగోలుకు చెందిన సామ్యూల్ తన భార్య గోవిందమ్మ తో కలిసి కిస్మత్పూర్ లో నివాసం ఉంటున్నాడు . ఇంటి నిర్మాణ కాంట్రాక్టర్ గా పనిచేసే సామ్యూల్ ఒంగోలు నుంచి పని వారిని తీసుకువచ్చి ఇక్కడ పనులు చేయిస్తూ ఉంటాడు . ఆయనకు ఇతర మహిళలతో పరిచయాలు ఉండగా గోవిందమ్మకు స్నేహితురాలైన వాణి నీ భర్త ఇతర మహిళలతో బైక్ పై తిరుగుతున్నాడని చెప్పింది. అలా చేయకూడదు అంటే నీ భర్తను భయపెట్టడానికి పురుగుల మందు తీసుకొని ఆత్మహత్య చేసుకుంటానని చెప్పు అని ఉచిత సలహా ఇచ్చింది. అది నిజమేనని నమ్మిన గోవిందమ్మ గత శనివారం భర్తను నిలదీసింది. నువ్వు ఇతర మహిళలతో తిరగకూడదని చెప్పింది. భార్య భర్తల మధ్య వాగ్వాదం జరగడంతో గోవిందమ్మ పురుగుల మందు తాగి ఆసుపత్రి పాలైంది. తన భార్యను అనవసరంగా తనపైకి ఉసి గొల్పినందుకు వాణి ని సామ్యూల్ చితకబాదాడు. దీంతో వాణి రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొంది . పోలీసులు సామ్యూల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చేవెళ్ల ఎంపీగా విజయం సాధించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డికి విశ్వగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న తోకల శ్రీనివాసరెడ్డి, తోకల శ్రీశైలం రెడ్డి

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం

రాజేంద్రనగర్,జూన్05(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు,కార్యకర్తలు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.బిజెపి సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పూలమాలలు,పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ...కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి నాయకులు




# చెత్త సేకరణ ఆటోకు 5వ వార్షికోత్సవం మహోత్సవాలు

రాజేంద్రనగర్ జూన్ 5(ప్రభాత ఉదయం):బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ,10వ డివిజన్ల పరిధిలో చెత్తను సేకరించే ఆటోకు బుధవారం ఐదవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు.ఆటో నడుపుతున్న డ్రైవర్ తో పాటు సిబ్బంది జవాన్ అందరూ కలిసి ఆటోను శుభ్రపరిచి అందంగా అలంకరించారు. కట్ట మైసమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఐదు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆటోలో డ్రైవర్ యుగేందర్ కు అందజేశారు.నాటి నుండి యుగంధర్ ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆటోకు వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తమకు జీవనాధారమైన ఆటోకు ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.కార్పొరేషన్ కమీషనర్ మేనేజర్ తో పాటు కార్పొరేటర్లు లంకల నిఖిల సంగారెడ్డి,ప్రశాంత్,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జవాన్ జగన్,సిబ్బంది శీను స్వామి,భాగ్యమ్మ,మల్లమ్మ,సబితమ్మ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, పరిశోధనలతోనే దేశాభివృద్ధి

## సోల్విక్ సంస్థ సీఈవో లక్ష్మిరావు



మొయినాబాద్ జూన్ 05 (ప్రభాత ఉదయం) విద్యా, శాస్త్ర పరిశోధనతోనే దేశాభివృద్ధికి కీలకమని సోల్విక్ సంస్థ సీఈవో, మాజీ మిస్సెస్ ఇండియా లక్ష్మిరావు అన్నారు. మండల పరిధిలోని భాస్కర ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం పరిశోధనలు, నూతన టెక్నాలజీతో ఉపయోగించేందుకు పరిశోధన కేంద్రంలో లక్ష్మిరావు సహాయంతో నూతనంగా పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం శాస్త్ర పరిశోధన కేంద్రాన్ని సోల్విక్ సంస్థ సీఈవో లక్ష్మిరావు జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంబించారు. ఆమె మాట్లాడుతూ విద్యా, శాస్త్ర పరిశోధనలు దేశాభివృద్ధిలో ఎంతో భూమిక చేస్తుందని అన్నారు. భాస్కర ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ప్రయోగాలను ఆధునత పరికరాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే శాస్త్ర పరిశోధన విజ్ఞానం ఉన్నప్పుడే విద్యార్థుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. భారతదేశం ముఖ్యంగా హైదరాబాద్ ఫార్మసీ హబ్ అని, ఇది విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని సూచించారు. భాస్కర విద్యా సంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు మాట్లాడుతూ కొత్త ప్రయోగశాలలతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. లక్ష్మిరావు కళాశాలలో ఏర్పాటు చేసిన పరిశోధన శాల విద్యార్థులకు నైపుణ్యాన్ని అందిస్తాయని అన్నారు. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చింతకింది సంజయ్, ప్రిన్సివల్ అవనాపు శ్రీనివాస్ రావు, కిషోర్బాబు, రమణ, ఉదయి చంద్రిక, మహ్మద్ సుమలత, నాగరాణి, కరుణాకర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులపై వీధి కుక్క దాడి చేయడంతో పరామర్శించిన్న మేయర్ లతా ప్రేమ్ గౌడ్



రాజేంద్ర నగర్,జూన్ 5(ప్రభాత ఉదయం):బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో వికాస్ నగర్ కాలనీలో పిచ్చికుక్క ఇద్దరు చిన్న పిల్లల్ని, ఒక మహిళను చాలా దారుణంగా కరవడం జరిగింది.ఈ సంఘటను తెలుసుకున్న మేయర్ లతా ప్రేమ్ గౌడ్ వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు.అలాగే వాళ్లకు తక్షణ సాయం కింద వైద్య ఖర్చుల కోసం చిన్న సహాయం చేయడం జరిగినదన్నారు.

# ఘనంగా పాస్టర్ ప్రేమ్ కుమార్, బ్రదర్ భీమయ్యల జన్మదిన వేడుకలు





భీమయ్య, ప్రేమ్ కుమార్ లను సన్మానిస్తున్న పాస్టర్లు

బుద్వేల్, జూన్5(ప్రభాత ఉదయం): ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు అప్పరెడ్డిగూడెం భీమయ్య తో పాటు గండిపేటలో సేవ చేస్తున్న పాస్టర్ ప్రేమ్ కుమార్ ల జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మొయినాబాద్ ఆలేఖ్య రిసార్ట్స్ లో దైవ సేవకుల తో కలిసి కేక్ కట్ చేశారు. దైవ సేవకులు ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

**భీమయ్య కు శుభాకాంక్షలు తెలిపిన సహచర మీడియా ప్రతినిధులు, అభిమానులు:**

సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య ను సహచర మీడియా మిత్రులు బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాత్ లతో పాటు అభిమానులు పెండ్యాల సాయి మల్లిక్ కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా తో సన్మానించి మిఠాయిలు తినిపించారు.




భీమయ్యను సన్మానిస్తున్న బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, సాయి మల్లిక్ తదితరులు



భీమయ్య - మాధవి

# డాక్టర్ మాగంటి శేషుమాధవ్‌కు ప్రతిష్టాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రి కల్చరల్ సైన్సెస్ (జాతీయ వ్యవసాయ అకాడమీ) ఫెలో పురస్కారం






రాజేంద్రనగర్, జూన్13 (ప్రభాత ఉదయం5) భారత వ్యవసాయ పరిశోధనా మండలి -కేంద్రపోగాకు పరిశోధనా సంస్థ డైరక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ మాగంటి శేషుమాధవ్‌న్ ప్రతిష్టా త్మక నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రి కల్చరల్ సైన్సెస్ (జాతీయ వ్యవసాయ అకాడమీ) ఫెలో" పురస్కారం లభించింది. న్యూఢిల్లో బుధవారం నాడు జరిగిన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరర్ సైన్సెడ్ వ్యవస్థాపక దినోత్సవం సంధర్భగా జరిగిన ప్రత్యేక సదస్సులో, వాడమీ అభ్యక్షులు, భారత వ్యవసాయ పరిశోధనా మండలి,న డైరక్టర్ జనరల్ డాసర్ హేమాంశు పాఠక్ ఈ ప్రతిష్టాత్మక ఫిలో పురస్కారాన్ని డ్వార్ మాగంటి శేషుమాధవకు అందచేశారు. వరంగల్ జిల్లా హనునుకొండదు. చెందిన డా. మాగంటి శేషుమాధవ్ గత మూడు దశాబ్దాలుగా వ్యవసాం యరంగంలో వరి, పోగాకు పంటలపై పలు విశేష పరిశోధనలు చేసి నందుకు గాను ఈ ప్రతిష్టాత్మక ఫెల్ పురస్కారం లభించింది. వరి పంటకు తీవ్రనష్టం కల్గించే అగ్గి తెగులు, ఆడు నుచ్చతూగులు, మెడ విరుపు తెగులు వంట వ్యాధులను తప్పుదుని, వ్యాధినిరోధకతను కలుగ చేసే ఆధ్యా జన్యువులపై ప్రత్యేక పరిశోధనలు చేశారు. కాండం తొలిచే పురుగునం తప్పుకునే, నిరోధకతను కల్గించే జన్య సంపద కల వరి మొక్కలను గుర్తించడంతో ప్రత్యేక సరోధనలు చేశారు. జన్యుక్రమాన్ని ఆవిష్కరించడంలో పోతడ పాత్ర పోషించాను వరి పంటలో అధిక దిగుబడి చిచ్చే కురు దంగణాలు %CDR R%BÝHŽ – 51, 55,57, 60,62, 63) రూపొందించడంలో మున్సిపాత్ర పోషించారు. దేశనాస్త్రంగా ఈ వంగడాలు పురాష్ట్రాలకి గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, "భత్తిన భక్తి, గణ్, మసాస్త్రి, బొనాలకు విస్తృత ప్రాచుర్యం పొంసాయి. పొగాకు పంటతో క్యాన్సర్ కారకాలను తగ్గించే ప్రత్యేక పరిశోధనలకు డా. తీస్సుమాధర్ శ్రీకారం చుట్టారు. అమెరికాలోని బనో వ్ఫెట్ యానినల్లితి నుంచి మాకులరాకు మాలడి బయోటి బడీ బాగ గంగా పోన్స్ డాకోర్ల్ పట్వా రందుకున్నారు. ఆయన 178 పరిశపో వ్యాపాలను పు అంతర్జాతీయ సైన్స్ జర్నలేలో త్ర చురించారు.కుదునసారంలో వస్తే పిల్లలు,పోటు రభివందించరు.



## శ్రీకోటిలింగేశ్వర దత్త దేవస్థానము కొత్తకోట యొక్క సప్తమాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు రాయచూరు శివాచార్య స్వామివారి రాక

కొత్తకోట, జూన్ 5(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానముసప్తమాదశ ( పదిహేడవ ) వార్షిక బ్రహ్మోత్సవాలకు రాయచూర్ శాంతమల్ల శివాచార్య మహాస్వామి శ్రీశ్రీశ్రీ 108 సావిర దేవర సంస్థాన కిల్లేబృహన్మఠాధీశులు హాజరుకానున్నారని ప్రియా కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 19న జరిగే మహా శక్తివంతమైన కాలభైరవ పాశుపత హెూమాలలో పాల్గొనే భక్తులను ఆశీర్వదించి కాలభైరవ రక్ష కంకణాలు అందచేస్తారు.



వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్

## మెడికల్ కాలేజ్ నిర్మాణం పనులను ఫలితంగా పూర్తి చేయండి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### వైద్య కళాశాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి , జూన్ 5(ప్రభాత ఉదయం)కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ , హాస్పిటల్ నిర్మాణ పనులను బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేశారని అందులో భాగంగా గద్వాల జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. దాదాపుగా మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిందని, త్వరలోనే అన్ని రంగులతో అన్ని పరికరాలతో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి త్వరలో మెడికల్ కాలేజీ ఆసుపత్రిను ప్రారంభం చేసుకుని విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సంవత్సరం మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అదేవిధంగా తరగతిలో కూడా ప్రారంభించి మెడికల్ విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా మెడికల్ కాలేజీలో సౌకర్యాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా ప్రభుత్వ సహకారంతో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల్, అంగడి బసవరాజ్, మహబూబ్, నవీన్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మధు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సహకార నిర్వాణ సంస్థలో నాటుతున్న డైరెక్టర్ గణేషన్

## పర్యావరణ పరిరక్షణ ఎంతో ప్రాముఖ్యత

### ఐసిఎం డైరెక్టర్ గణేష్‌న్ .. ఐసిఎంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

రాజేంద్రనగర్, జూన్5(ప్రభాత ఉదయం)పర్యావరణ పరిరక్షణ అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం అని సమాజంలోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని సహకార నిర్వాహన సంస్థ డైరెక్టర్ గణేషన్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్ సంస్థ ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ గణేషన్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం అని దాని గురించి అవగాహన పెంచుకొని అందరూ అందరూ భాగస్వాములు కోరారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా టెస్కోబ్ డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ వందన సమర్పణ చేస్తూ సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో క్రమశిక్షణ కలిగిన నీటి వినియోగం భూమి వినియోగం, పచ్చదనం, పంటల వైవిధ్యం అదేవిధంగా మురుగునీటిని శుద్ధి చేయడం వంటి అంశాలు అధిక ప్రాముఖ్యత కలిగి ఉన్నవని చెప్పడం జరిగినది. పర్యావరణ లో సమతుల్యత పాటించకపోయిన అతివృష్టి అనావృష్టి అనే పరిస్థితులు నెలకుంటాయని, పర్యావరణ పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు సహకార సంస్థలు ముఖ్య భూమిక పోషించాలని, దిశా నిర్దేశం చేయవలసిన బాధ్యత ఆయా ప్రభుత్వాల మీద ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో సమాజంలో వ్యక్తి ఒక సామాజిక బాధ్యత గా భావించాలని, చిత్త శుద్ధి తో స్వీకరించాలని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. కుశ



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 5(ప్రభాత ఉదయం) కక్షిదారులు ఏళ్ల తరబడి తమ కేసులతో కోర్టులు చుట్టు తిరగకుండా రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించు కోవడానికి అవకాశం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. కుశ తెలిపారు. బుధవారం గద్వాల జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 8న జిల్లాలోని గద్వాల, అలంపూర్ న్యాయస్థానాల్లో హైకోర్టు ఆదేశాల మేరకు రెండవ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భార్య భర్తల, భూ తగాదాలు, గృహహింస, డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్, ఇన్సూరెన్స్, తదితర రాజీ పడదగ్గ కేసులు అన్నింటిని లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అన్నారు. జిల్లాలో ఇలాంటి 1,504 కేసులను గుర్తించి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. 2,000 పైగా కేసులు వచ్చినా పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గత అదాలత్ లో జిల్లాలో 3,060 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. కక్షిదారులు సమయం, కోర్టు ఫీజులు ఆదా చేసుకోవడానికి లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు. మర్యాదకరంగా, సామరస్య పూర్వకంగా కేసులను రాజీ చేసుకునేందుకు అవకాశం ఉ న్నందున కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



## మొక్కలతోనే మానవ మనుగడ

### పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత.. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి.. రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్

రాజేంద్రనగర్,జూన్05(ప్రభాత ఉదయం) మానవ మనుగడకు మొక్కలే ఆధారమని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ లోని జివిపి ఎలిమినేట్ ప్రాంగణంలో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం డ్రాయింగ్ పోటీ-భూముల పునరుద్ధరణ,ఎడారీకరణ,కరువును తట్టుకునే అంశంపై రాజేంద్రనగర్‌లోని ప్రేరణ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా చెత్త నుండి జివిపిని కొనసాగించినందుకు ఎస్ఎఫ్ఎ వెంకటేష్‌ను ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు.పెరుగుతున్న కాలుష్యంతో పర్యావరణం కలుషితమవుతుందన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.ప్రకృతి అందంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు.గ్రామంలో ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు నీడతోపాటు స్వచ్ఛమైన గాలిని అందించాలని సూచించారు.ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.మొక్కలు నాటే కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం శ్యామ్ సుందర్ నాయక్,జెడ్ ఎస్ ఇన్చార్జి ఐ.డా.దీపా జైస్వాల్ ,శ్రీనివాసులు,యు బిడి మేనేజర్ ప్రసన్న కుమార్,సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






మొక్కలు నాటుతున్న కలెక్టర్ బి.ఎస్ సంతోష్

## పర్యావరణ పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### కలెక్టర్ బిఎస్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 5(ప్రభాత ఉదయం)పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలను నాటాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాలలోని కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో అటవీ శాతం చాలా తక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ మొక్కలను నాటి, సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతి మన భవిష్యత్తరాలకు మేలు చేస్తుందని అన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని, చెట్లను కాపాడుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని కూడా నివారించాలని, పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితే భావి తరాలకు మేలు చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, ఇంజనీర్లు నితీష్ రెడ్డి, ప్రహర్ణి, కృష్ణ, మెప్మా సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన ఎంపీలకు ఘనంగా సత్కారం



పాలమూరు ఎంపీగా గెలిచిన డీకే అరుణ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ బిజెపి నాయకులు



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్



మెదక్ ఎంపీగా గెలిచిన రఘునందన్ రావుల సన్మానిస్తున్న వై శ్రీధర్

రాజేంద్రనగర్,జూన్05 (ప్రభాత ఉదయం): చేవెళ్ళ, మెదక్, పాలమూరు పార్లమెంట్ సభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రఘునందన్ రావు,డికె అరుణలను బిజెపి నాయకులు,కార్యకర్తలు బుధవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ఆధ్వర్యంలో తరలివెళ్లి పూలమాలలు,పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా గెలుపొందిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్,కొమురయ్య తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.